ప్రజాశక్తి
శనివారం 16 ఆగస్టు 2025 8 పేజీలు
ఎన్‌టిఆర్ కృష్ణా




త్రివర్ణ శోభితం



మచిలీపట్నంలో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

- అంబరాన్నంటిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- ఊరూవాడా మువ్వన్నెల పతాక రెపరెపలు
- ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

69వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల వ్యాప్తంగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఊరూవాడా మువ్వన్నెల పతాకం రెపరెపలాడింది. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. దేశాభివృద్ధికి ప్రతిఒక్కరూ పని చేయాలని, అధికారులు, ప్రజాప్రతినిధులు తమ వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలని, యువత సన్మార్గంలో పయణించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వక్తలు ఆకాంక్షించారు. విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో రాష్ట్రస్థాయిలో జరిగిన వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, కృష్ణాజిల్లా మచిలీపట్నంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర, విజయవాడ కలెక్టరేట్‌లో కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ జాతీయ పతాకాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శకటాల ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో ఉత్తమ సేవలందించిన అధికారులకు అవార్డులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ... వార్తలు మెయిన్, జిల్లా పేజీల్లో



విజయవాడలో గౌరవ వందనం స్వీకరిస్తున్న సిఎం చంద్రబాబు



ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టరేట్‌లో మహనీయులకు నివాళులర్పిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ



విజయవాడలో మహిళకు ఉచిత బస్సు ప్రయాణ టికెట్‌ను అందజేస్తున్న సిఎం చంద్రబాబు

'స్త్రీ శక్తి' ప్రారంభం

కూటమి ప్రభుత్వం ప్రకటించిన సూపర్ సిక్స్ హామీల్లో ఎప్పడెప్పడా అని ఎదురుచూస్తున్న 'స్త్రీ శక్తి' పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శుక్రవారం సాయంత్రం ప్రారంభించారు. విజయవాడ పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్‌లో జెండా ఊపి ఉచిత బస్సులను ప్రారంభించారు. సిఎం చంద్రబాబుతో పాటు డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ బస్సులో ప్రయాణించి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించారు. మచిలీపట్నంలో మంత్రి కొల్లు రవీంద్ర కండెక్టర్ దుస్తులు ధరించి మహిళలకు ఉచిత ప్రయాణి టికెట్లు అందజేసి స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించారు. అలాగే ఆయా నియోజకవర్గ కేంద్రాల్లో స్థానిక ఎంఎల్ఎలు, ప్రజాప్రజానిధులు స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించారు.

... వార్తలు మెయిన్, జిల్లా పేజీల్లో



మచిలీపట్నంలో స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

సంక్షోభంలో చేనేత

- సొసైటీలకు రావాల్సిన పెండింగ్ రాయితీలు రూ.35.56 కోట్లు
- 2024-25లో జిఎస్‌టి రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.42.33 లక్షలు

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

నేతన్నలకు ప్రభుత్వ రాయితీలు సరిగా అందడంలేదు. దీంతో జిఎస్‌టి భారంపడి నేత వస్త్రాల తయారీ, విక్రయాలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. మిల్లు వస్త్రాల పోటీని తట్టుకోలేక చేనేత సొసైటీలు ఒక్కొక్కటిగా మూతపడుతున్నాయి. ఈ క్రమంలోనే చేనేత వస్త్రాలపై విధించిన జిఎస్‌టిని కేంద్రం రద్దు చేయకపోతే రీయింబర్స్‌మెంట్ చేస్తామని (తిరిగి ఇస్తామని) టిడిపి కూటమి నేతలు ఎన్నికల ముందుకు ఇచ్చిన హామీ ఇంత వరకు అమలు చేయలేదు. తాజాగా త్వరలో నేతన్నలకు ఇచ్చిన 200 యూనిట్ల ఉచిత విద్యుత్ హామీని అమలు చేస్తామని కూటమి ప్రభుత్వం ప్రకటించింది. కానీ చేనేత వస్త్రాలపై విధించిన జిఎస్‌టి రద్దు అమలుకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం నేతన్నలను ఆందోళనకు గురిచేస్తోంది.



చేనేత సొసైటీలకు రావాల్సిన రాయితీలను ప్రభుత్వాలు ఏళ్ల తరబడి విడుదల చేయడంలేదు. కృష్ణాజిల్లాలోని 36 చేనేత సొసైటీలకు స్పెషల్ రిబేటు స్కీం కింద 14 కోట్లా 25 లక్షల 67 వేల 936 రూపాయలు, పావలా వడ్డీ స్కీం కింద 2 కోట్లా 22 లక్షల 23 వేల 766 రూపాయలు, యార్న్ సబ్సిడీ స్కీం కింద రూ.6 కోట్లా 96 లక్షల 33 వేల 800, సొసైటీల్లో పనిచేసే కార్మికుల (మిగతా 2లో)

కృష్ణా వరద తగ్గుముఖం

- ఇన్‌ఫ్లో, అవుట్ ఫ్లో 2,83,398 క్యూసెక్కులు
- కాల్వలకు 3,523 క్యూసెక్కులు

ప్రజాశక్తి- విజయవాడ సిటీ

విజయవాడ ప్రకాశం బ్యారేజీ వద్ద వరద ప్రవాహం క్రమంగా తగ్గుముఖం పట్టింది. గత కొద్ది రోజులుగా కష్ణానది ఎగువ ప్రాంతాల జలాశయాల నుంచి వస్తున్న వరద ప్రవాహంతోపాటు తెలంగాణా, ఆంధ్రాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఎన్‌టిఆర్ జిల్లాలోని పలు వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్న సంగతి తెలిసిందే. దీంతో ప్రకాశం బ్యారేజీ వద్ద కొద్ది రోజులుగా వరద ప్రవాహం క్రమంగా పెరిగింది. బుధవారం రాత్రికి బ్యారేజి వద్ద 5 లక్షల క్యూసెక్కులకు వరద ప్రవాహం చేరడంతో మొదటి ప్రమాద హెచ్చరికను ఇరిగేషన్ అధికారులు జారీ చేశారు. గురువారం మధ్యాహ్నం బ్యారేజీ వద్ద వరద ఉధతి 5.65 లక్షల క్యూసెక్కులకు చేరిన క్రమంలో రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేసేందుకు అధికారులు సన్నద్ధమయ్యారు. అయితే పైనుంచి వస్తున్న వరద ప్రవాహం క్రమంగా (మిగతా 2లో)

మొదటిపేజీ తరువాయి

సంక్షోభంలో చేనేత

త్రిఫ్టుఫండ్ స్కీం కింద రూ.5 కోట్లా 35 లక్షల 24 వేల 156, మార్కెటింగ్ ఇన్‌సెంటివ్‌ల కింద రూ.6 కోట్లా 76 లక్షల 7 వేల 800 చొప్పున మొత్తం స్కీంలకు సంబంధించి 35 కోట్లా 55 లక్షల 57 వేల 458 రూపాయలు సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్నాయి. వర్కింగ్ క్యాపిటల్ సమస్యలతో గత మూడేళ్ల కాలంలో జిల్లాలోని తొమ్మిది చేనేత సొసైటీలు మూతపడ్డాయి. ఈనేపథ్యంలో కూటమి ప్రభుత్వం ఈ స్కీంలకు నిధులు విడుదల చేస్తుందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం నేత వస్త్రాలపై జిఎస్‌టిని రీయింబర్స్‌మెంట్ చేస్తుందని 15 నెలలుగా ఎదురుచూస్తున్న నేతన్నలకు నిరాశే ఎదురవుతోంది. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెండు బడ్జెట్లలో త్రిఫ్టుఫండ్ విడుదలకు రూ.5 కోట్లు కేటాయించినట్లు చూపినా ఆ మొత్తాన్ని విడుదల చేయకుండా తాత్సారం చేస్తోంది.

రీయింబర్స్‌మెంట్ చేయాల్సిన జిఎస్‌టి రూ.46.60 లక్షలు

కృష్ణాజిల్లాలోని 27 చేనేత సొసైటీల్లో 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.8 కోట్లా 46 లక్షల 60 వేల విలువైన 5 లక్షల 40 వేల మీటర్ల వస్త్ర విక్రయాలు జరిగాయి. వస్త్ర విక్రయాలపై 5 శాతం జిఎస్‌టి రూ.42.33 లక్షలు చెల్లించారు. ఈ మొత్తాన్ని రీయంబర్స్‌మెంట్ చేయడంపై ప్రభుత్వం నుండి ఎటువంటి స్పష్టత రావడంలేదు.

జిఎస్‌టి రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి
గోరు రాజు, చేనేత కార్మిక సంఘం కృష్ణా జిల్లా కార్యదర్శి

చేనేత సంఘాల్లో తయారు చేసిన వస్త్ర ఉత్పత్తుల విక్రయాలపైన కేంద్ర ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేనివిధంగా 5 శాతం జిఎస్‌టి విధించింది. నేత వస్త్రాలపై కేంద్రం విధించిన జిఎస్‌టిని తొలగించకపోతే రీయింబర్స్‌మెంట్ చేస్తామని గత ఎన్నికల్లో కూటమి నేతలు హామీ ఇచ్చారు. వెంటనే జిఎస్‌టి రీయింబర్స్‌మెంట్, వివిధ చేనేత స్కీంలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న నిధులను వెంటనే విడుదల చేయాలి.

కృష్ణా వరద తగ్గుముఖం

తగ్గుముఖం పట్టడంతో బ్యారేజీ ఉధతి తగ్గింది. గురువారం రాత్రి బ్యారేజీకి 4.93 లక్షల క్యూసెక్కులకు వరద ప్రవాహం చేరగా, శుక్రవారం మధ్యాహ్నం 3.4 లక్షల క్యూసెక్కులకు తగ్గింది. ఇక శుక్రవారం రాత్రికి బ్యారేజీ వద్ద ఇన్‌ఫ్లో 2,83,398 లక్షల క్యూసెక్కులు వరద ప్రవాహం కొనసాగింది. దీంతో బ్యారేజీ వద్ద నీటిమట్టం 12 అడుగులకు చేరడంతో ఆనకట్ట 70 గేట్లలో 55 గేట్లను ఏడు అడుగులు, 15 గేట్లను ఆరు అడుగుల మేర ఎత్తి అవుట్ ఫ్లో 2,79,875 క్యూసెక్కుల వరద నీటిని సముద్రంలోకి విడుదల చేశారు. కాల్వలకు 3,523 క్యూసెక్కులు వదిలారు. బ్యారేజీ వద్దకు చేరుతున్న కష్ణా నది వరద ప్రవాహాన్ని వచ్చింది వచ్చినట్లుగానే దిగువకు విడుదల చేస్తున్నారు. వరద ఉధృతి తగ్గినా నదీ పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికార యంత్రాంగం హెచ్చరించింది. బ్యారేజీ వద్ద వరద ప్రవాహం తగ్గుముఖం పట్టడంతో మొదటి ప్రమాద హెచ్చరికను ఉపసంహరించినట్లు ఇరిగేషన్ అధికారులు ప్రకటించారు.

స్వాతంత్ర్య ఫలాలు అందరికీ అందాలి











విజయవాడ: 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రజా వైద్యశాల డాక్టర్ మాకినేని కిరణ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాకినేని కిరణ్ మాట్లాడుతూ ఎంతో మంది అమరుల ఫలితంగా వచ్చిన దేశ స్వాతంత్ర ఫలాలు నేడు అనేక మంది పేదలకు అందకుండా పోతున్నాయన్నారు. ప్రతి ఒక్కరికి విద్యా, వైద్యం అందించాల్సిన కర్తవ్యం ఈనాటి పాలకులదేనన్నారు. ఈ కార్యక్రమంలో ఎంబీబీకే కన్వీనర్ పి.మురళీకృష్ణ, ఎంబివికె బాధ్యులు టి.క్రాంతికిరణ్, మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు మండేపూడి అజయ్, విజయ, స్వరూపరాణి, జాషువా సాంస్కృతిక వేదిక నాయకులు గుండు నారాయణరావు, ఐజాక్ న్యూటన్ తదితరులు పాల్గొన్నారు. 29వ డివిజన్ మధురానగర్ పప్పుల మిల్లు సెంటర్ బోడి మునిరాజు గ్రంథాలయం వద్ద జాతీయ ప్రతాపతాకాన్ని స్థానిక పెద్దలు నక్క మురళీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పౌర సంక్షేమ సంఘం సెంట్రల్ సిటీ సహాయ కార్యదర్శి పి.కృష్ణమూర్తి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మహిళ నేతలు ఎస్.కె షకీల, వై.శశిరేఖ, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. విజయవాడ గాంధీనగర్‌లోని ఏపీ ఎన్జీజిఓ హోమ్‌లో ఎన్‌జిజిఒ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు విద్యాసాగర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డివి రమణ, కార్యవర్గ సభ్యులు కె.జగదీశ్వరరావు, జే.మాధవ్, జానకి రాజ్యలక్ష్మి, శివలీల, కాపిటల్ సిటీ అధ్యక్షులు నాగభూషణం పాల్గొన్నారు. విజయవాడ రూరల్ మండలం పి.నైనవరం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు దామోదరం పాల్గొన్నారు. ఐదవ తరగతి విద్యార్థి సురేంద్ర శివసాయి ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధులు సుభాష్ చంద్రబోస్ వేషధారణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి బి.సోమయ్య తదితరులు పాల్గొన్నారు. మంగళగిరిలోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ రాష్ట్ర కార్యాలయంలో కమిషనర్ నిశాంత్ కుమార్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. గుణదల కార్మిక నగర్‌లోని నవజీవన్ బాల భవన్ బాలుర వసతి గృహంలో డిప్యూటీ కలెక్టర్, అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సమగ్ర శిక్ష జి.మహేశ్వరరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హైమా, రవితేజ, విశ్వభారతి, ప్రసాద్‌బాబు, నవజీవన్ బాల భవన్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఫాదర్ అంతయ్య పాల్గొన్నారు.



మహనీయుల త్యాగ ఫలితమే స్వాతంత్ర్యం

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్

మహనీయుల త్యాగాల ఫలితంగానే స్వాతంత్ర్యం సిద్ధించిందని ఎగ్జిబిషన్ ఆర్గనైజర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గరిమెళ్ల నానయ్యచౌదరి తెలిపారు. ఎపి ఎగ్జిబిషన్ ఆర్గనైజర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లబ్బీపేటలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జాతీయ జెండాను ప్రెసిడెంట్ గరిమెళ్ల నాన్నయ్య చౌదరి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు శివ, కోశాధికారి అచ్చయ్య, కార్యదర్శి గోపి, జానకి రామయ్య, కన్వీనర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.


స్టాళ్లను పరిశీలిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర, అధికారులు


మొదటి బహుమతి పొందిన జిల్లా గ్రామీణాభివృద్ధి శకటం

సంక్షేమంతో సుపరిపాలన

- 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : కుల, మత, ప్రాంతాలు, పార్టీలకతీతంగా, అర్హతే ప్రామాణికంగా పేదలందరికి సంక్షేమ పథకాలు అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాల అమలుతో సుపరిపాలనలో తొలి అడుగు వేశామని రాష్ట్ర గనులు, భూగర్భవనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక పోలీసు కవాతు మైదానంలో జిల్లా యంత్రాంగం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించింది.రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర స్వాంతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలిశర్మ, జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు, సహాయ కలెక్టర్ ఫర్హీన్ జాహిద్, డిఆర్వో కె.చంద్రశేఖరరావు, ఇతర అధికారులతో కలసి మంత్రి జాతీయజెండా ఎగురవేసి వందనం చేశారు. పోలీస్ గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ప్రత్యేక వాహనంలో పోలీసు కవాతు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లాలో అమలవుతున్న వివిధ సంక్షేమాభివద్ధి కార్యక్రమాలను మంత్రి వివరించారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చే విధంగా విజయవంతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. దేశమంతా మన రాష్ట్రం వైపే చూసే విధంగా అన్ని వర్గాల సంక్షేమం కోసం ఎన్నో విప్లవాత్మకమైన పథకాలు అమలు చేస్తున్నామని, జిల్లా సమగ్రాభివద్ధికి, నిరుపేదల సంక్షేమానికి, అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడివుందని అన్నారు. స్వర్ణాంధ్ర 2047లో భాగంగా పేదరికం లేని సమాజ నిర్మాణమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పి-4 ప్రభుత్వం, ప్రైవేట్ ప్రజల భాగస్వామ్యం పేరుతో ఒక వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. అనంతరం మంత్రి, జిల్లా ఇన్చార్జి కలెక్టర్, జిల్లా ఎస్పీ విధుల నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది, పోలీసులకు ప్రశంసా పత్రాలు అందించారు.ఈ కార్యక్రమంలో కెఆర్ఆర్సి డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, ఏఎస్పి సత్యనారాయణ, బందరు, గుడివాడ, ఉయ్యూరు ఆర్డీఓలు కె.స్వాతి, జి.బాలసుబ్రహ్మణ్యం, బిఎస్. హేలాషారోన్, కష్ణావిశ్వవిద్యాలయ ఉప కులపతి కె.రాంజీ, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని శుక్రవారం స్థానిక పోలీసు కవాతు మైదానంలో ఆహుతుల్లో దేశభక్తి భావాన్ని, దేశ సమగ్రతను పెంపొందించేలా వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అమితంగా ఆకట్టుకున్నాయి. నగరానికి చెందిన లేడియాంప్తిల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు వందేమాతరం.. గీతానికి, శ్రీ చైతన్య ఉన్నత పాఠశాల విద్యార్థులు దేశభక్తి గీతం.., చిలకలపూడి పాండురంగ ఉన్నత పాఠశాల విద్యార్థులు దేశ్ మే రంగీలా.., శ్రీ బాలాజీ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థులు మా భరత మాతకు జాజిపూల మాల.., నిర్మల హై స్కూల్ విద్యార్థులు గాంధీ థీమ్.., చిన్నాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పుణ్యభూమి నాదేశం.., సెయింట్ జాన్స్ హై స్కూల్ ఆపరేషన్ సింధూర్.., యార్లగడ్డ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ విద్యార్థులు యోగా విన్యాసాలను ప్రదర్శించి ఆహుతులను అలరించారు. ఈ సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన చిన్నాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మొదటి బహుమతి పొందగా, యార్లగడ్డ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ద్వితీయ, సెయింట్ జాన్స్ హై స్కూల్ తతీయ బహుమతులను పొందాయి. వారికి మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, సహాయ కలెక్టర్ ఫర్హీన్ జాహిద్ ప్రశంస పత్రాలు, జ్ఞాపికలను అందజేసి అభినందించారు.

జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ శకటానికి ప్రథమ బహుమతి

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలను వివరిస్తూ వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన శకటాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. శకటాల ప్రదర్శనలో జిల్లా గ్రామీణ అభివద్ధి సంస్థకు ప్రథమ బహుమతి లభించింది. స్థానిక పోలీసు కవాతు మైదానంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో వివిధ ప్రభుత్వ శాఖలు ప్రదర్శించిన శకటాలను మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు కలిసి ప్రదర్శనను తిలకించారు. జిల్లా గ్రామీణ అభివద్ధి సంస్థ, వ్యవసాయ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖలు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా), జిల్లా పాఠశాల విద్యాశాఖ - సమగ్ర శిక్ష, అగ్నిమాపక, ఏపీసీపీడీసీఎల్ విద్యుత్, మహిళాభివద్ధి శిశు సంక్షేమం, మత్స్య శాఖలు, మున్సిపల్ శాఖ స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర, సహకార శాఖలు తమ పథకాలకు సంబంధించిన వివరాలతో శకటాలను ప్రదర్శించాయి. జిల్లా గ్రామీణ అభివద్ధి సంస్థ శకటానికి ప్రథమ బహుమతి లభించగా, విద్యాశాఖ సమగ్ర శిక్షకు ద్వితీయ, స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర శకటానికి తతీయ బహుమతి లభించింది.

ఆకట్టుకున్న స్టాళ్ల ప్రదర్శన : స్థానిక పోలీసు కవాతు మైదానంలో వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, డిఆర్ఓ కె చంద్రశేఖరరావులు తిలకించారు. ఈ ప్రదర్శనల్లో ఉద్యాన శాఖ ప్రథమ బహుమతి పొందగా, చేనేత జౌళి శాఖ ద్వితీయ, వ్యవసాయ శాఖకు తతీయ బహుమతులు లభించాయి. స్టాళ్ల సందర్శన క్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావులతో కలిసి విభిన్న ప్రతిభావంతులు హిజ్రాలు వయోవద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 15 మంది లబ్ధిదారులకు రూ.1,08,700 విలువైన ల్యాప్టాప్, టచ్ ఫోన్, వీల్ చైర్, మూడు చక్రాల సైకిల్, వినికిడి మిషన్లు వంటి ఉపకరణాలను ఉచితంగా అందజేశారు.

పలువురు అధికారులకు ప్రశంసాపత్రాలు


అవార్డు అందుకుంటున్న పంచాయతీ కార్యదర్శి ప్రసాద్


అవార్డు అందుకుంటున్న గుడ్లవల్లేరు ఎంపిడిఒ ఇమ్రాన్

ఉత్తమ కార్యదర్శిగా ప్రసాద్ కు అవార్డు

ప్రజాశక్తి-గన్నవరం : జిల్లాస్థాయిలో ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా గన్నవరం మండలం కేసరపల్లి కార్యదర్శి సివిఎల్ఎస్ఆర్ వి. ప్రసాద్కు అవార్డు వచ్చింది. మచిలీపట్నంలో జిల్లా మంత్రి కొల్లు రవీంద్ర చేతుల మీదుగా ఆయన అవార్డు అందుకున్నారు. ఈయనకు జిల్లా స్థాయిలో అవార్డు రావడం ఇది నాలుగోసారి. కేసరపల్లి సర్పంచ్ మౌనిక, వార్డు సభ్యులు అభినందించారు.

ట్రాఫిక్ సిఐ కి ఉత్తమ పురస్కారం..

గన్నవరం జాతీయ రహదారిపై ట్రాఫిక్ నియంత్రణ చేస్తున్న ట్రాఫిక్ సీఐ వి.పెద్దిరాజుకు అరుదైన గౌరవం లభించింది. ఆయన ప్రతిభను ఉన్నతాధికారులు గుర్తించారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మచిలీపట్నంలో జరిగిన కార్యక్రమంలో ఇంచార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ,జిల్లా ఎస్పీ ఆర్.గంగాధర్ సమక్షంలో జిల్లా మంత్రి కొల్లు రవీంద్ర చేతులు మీదుగా ఉత్తమ ప్రతిభ పురస్కారాన్ని ట్రాఫిక్ సీఐ వి.పెద్దిరాజు అందుకున్నారు


చంద్రబాబు నుంచి అవార్డు అందుకుంటున్న గుడ్లవల్లేరు ఎంఇఒ

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి జిల్లా పరిషత్ హైస్కూల్ హెచ్ఎం జయంతికు యోగా డే సందర్భంగా పాఠశాల తరపున అందించిన సహకారానికి మంత్రి కొల్లు రవీంద్ర నుంచి ఉత్తమ అవార్డు అందు కున్నారు.

అంగలూరు బాలికోన్నత పాఠశాలకు రాష్ట్ర ఉత్తమ పురస్కారం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని అంగలూరు ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలకు రాష్ట్ర స్థాయి ఉత్తమ పురస్కారం లభించింది. ఈ విషయాన్ని హైస్కూల్ హెచ్ఎమ్, ఎంఈఓ 1 జి.జగన్మోహనరావు విలేకరులకు తెలిపారు. గురువారం సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందించినట్లు ఎంఈఓ పేర్కొన్నారు. వరుసగా తమ హైస్కూల్ విద్యార్థులు ఏటా టెన్త్లో మంచి ఉత్తీర్ణతను కనబరచటంతో ఈ అవార్డును అందుకున్నట్లు తెలిపారు.

గుడ్లవల్లేరు అధికారులకు ఉత్తమ పురస్కారాలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : గుడ్లవల్లేరు ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్, మండల రెవిన్యూ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ పొట్లూరి శివకుమార్ ఉత్తమ పురస్కారాలను అందుకున్నారు. మచిలీపట్నంలో రాష్ట్ర ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, ఎస్పీ ఆర్.గంగాధర్ చేతుల మీదుగా వీరికి ఈ పురస్కారాల్ని శుక్రవారం స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా అందజేశారు. వారిని తహసీల్దార్ బి.లోకరాజు, డెప్యూటీ ఎంపీడీఓ అంజనాదేవి, గ్రామ కార్యదర్శి ఏజేఎల్ నరసింహారావు అభినందించారు.

ఈవోకు ఉత్తమ సేవా పురస్కారం

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ, గుడివాడ దేవస్థానాల ఈవోగా విధులు నిర్వహిస్తున్న యార్లగడ్డ శ్రీనివాసరావు(వాసు) ఉత్తమ సేవా పురస్కారం జిల్లా కలెక్టర్ రాష్ట్ర మంత్రులు కొల్లు రవీంద్ర జిల్లా ఎస్పీ చేతుల మీదుగా అందుకున్నారు. గుడివాడ శ్రీ వీరాంజనేయ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానం, అవనిగడ్డ గ్రూప్ దేవస్థానాల విశేష అభివృద్ధికి చేసిన కృషికి గాను అవార్డు వచ్చినట్లు ఈవో తెలిపారు.

కంకిపాడు ఎస్ఐకు పురస్కారం

ప్రజాశక్తి-కంకిపాడు : పోలీస్ శాఖలో ప్రతిభ కనబరిచిన కంకిపాడు ఎస్ఐ సందీప్ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా మంత్రి కొల్లు రవీంద్ర, ఎస్పీ ఆర్ గంగాధర్ రావు చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. అలాగే కంకిపాడు స్టేషన్లో సేవలందిస్తున్న కానిస్టేబుల్ బాజీ కూడా ప్రశంస పత్రం అందుకున్నారు.

గుడివాడ అధికారులకు పురస్కారాలు అందజేత

ప్రజాశక్తి-గుడివాడ : విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన గుడివాడ రెవిన్యూ డివిజనల్ అధికారి బాలసుబ్రహ్మణ్యంకు స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జాయింట్ కలెక్టర్ గీతాంజలిశర్మ , మంత్రి కొల్లు రవీంద్ర ఉత్తమ సేవా పురస్కారాన్ని అందజేశారు. అలాగే ఎంపిడివో విష్ణుప్రసాద్కు మల్లాయిపాలెం పంచాయితీ కర్యదర్శి కోటయ్య ఉత్తమ కార్యదర్శి అవార్డులను జిల్లా మంత్రి కొల్లు రవీంద్ర అందించారు. అలాగే విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు అమరావతిలోని విట్ విశ్వవిద్యాలయం అధ్వర్యంలో శుక్రవారం అన్ సంగ్ హీరోస్ అవార్డును గుడివాడ ఫైర్ ఆఫీసర్ ఆంజనేయులు అందుకున్నారు.



దారి సౌకర్యం కల్పించాలని వినతి

ప్రజాశక్తి-గన్నవరం : వందలాదిమంది విద్యా ర్థులు, ఉద్యోగులు రోడ్డు దాటి వెళ్లేందుకు వీలుగా దారి సదుపాయం కల్పించాలని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావును శనివారం కోరారు. వికేఆర్ కళాశాల కరస్పాండెంట్ రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో వందలాది మంది బాలికలు ఎమ్మెల్యే ని కలిశారు. కళాశాలలో 700 మంది పిల్లలు ఉన్నారని, అదేవిధంగా ఐటీ పార్కులు 400 మంది ఉద్యోగం చేస్తున్నారని, వీరందరూ రోజూ కళాశాలకు, ఆఫీసుకు వెళ్లడానికి జాతీయ రహదారి దాటడానికి దారి సదుపాయం లేదని చెప్పారు. అంతకుముందు రోడ్డు మధ్యలో ఏర్పాటు చేసిన దారిని కూడా మూసివేసారని తెలిపారు. ఎమ్మెల్యే స్పందిస్తూ జాతీయ రహదారి అధికారులతో మాట్లాడి దారి సదుపాయం కల్పనకు కషి చేస్తానని హామీ ఇచ్చారు. ఏ విధమైన చర్యలు తీసుకుంటే బాగుంటాయి అనే విషయాన్ని పరిశీలన చేయాలని సీఐ శివప్రసాద్ ను ఆదేశించారు.

పాఠశాలకు బెంచీలు అందజేత

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : పేద విద్యార్థులకు చేయూతను అందించిన దాతలను ఎంఈఓ జి.గోపాలరావు దుశ్శాలువాలతో శుక్రవారం ఘనంగా సన్మానించారు. మండలంలోని కూరాడ పాత దళితవాడలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల కోసం బల్లలను అందించారు. కారె నాగేశ్వరరావు స్మారకార్థం ఆయన కుమారులు, ఆ పాఠశాల పూర్వ విద్యార్థులు కారె వెంకటేశ్వరరావు, సత్యనారాయణ, పోతురాజు ఈ బల్లలను అందజేశారని ఎంఈఓ గోపాలరావు తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎమ్ వి.లక్ష్మీకుమారి, చైర్మన్ పద్మావతి పాల్గొన్నారు.

నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి-గుడివాడ : జానన్న చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ జతిన్ సహకారంతో సుమారు 50 మంది పేదలకు నిత్యవసర వస్తువులను అందజేశారు. శుక్రవారం స్థానిక గుడ్మెన్ పేటలోని జానన్న చారిటముల్ ట్రస్టు కార్యాలయంలో పేదలకు నిత్యవసర వస్తువులు అందజేశారు. టిడిపి నాయకుడు కచర్ల సుధాకర్, బ్యాంక్ ఆఫ్ బరోడా జాయింట్ మేనేజర్ విక్రమ్, కంచర్ల సరిత, తదితరులు పాల్గొన్నారు.

మొవ్వ ఎంఇఒగా భానుప్రకాష్ బాధ్యతలు

ప్రజాశక్తి-మొవ్వ : మొవ్వ మండల విద్యాశాఖ అధికారి-1 గా అమ్ముల భాను ప్రకాష్ (పూర్తి అదనపు బాధ్యతలు) శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. గుడ్లవల్లేరు మండలం డోకిపర్రు జిల్లా పరిషత్ హై స్కూల్లో ఫిజికల్ డైరెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న భాను ప్రకాష్ సర్దుబాటు చర్యలో భాగంగా ఎం.ఈ.ఓ.-1గా ఎంఈ ఓ-2 కే శ్రీ లక్ష్మి వద్ద రిపోర్టు చేశారు.

మద్దినేని పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం ఎంపీటీసీ సభ్యులు మద్దినేని వెంకటేశ్వరరావు జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సామాజిక సేవలకు తన వంతు కషి చేస్తున్న మద్దినేని ఆదర్శమని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పి రెడ్డి, వెంగళ నాని, పాగోలు నాగేంద్ర, తుమ్మల చిన్న, రాంబాబు, జాస్తి శేషగిరిరావు, రామారావు, మోదుగుమూడి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



వాడవాడలా పంద్రాగస్టు వేడుకలు



వైసిపి పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో జెండాను ఎగురవేస్తున్న మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు



మైలవరం కోర్టు ప్రాంగణంలో జెండాను ఎగురవేస్తున్న జడ్జి ఎం శైలజ.

స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఎన్‌టిఆర్ జిల్లా వ్యాప్తంగా శుక్రవారం వాడవాడల్లో ప్రజా ప్రతినిధులు, అధికారులు జాతీయ జెండాలను ఎగురవేశారు. ప్రభుత్వ, ప్రయివేటు విద్యా సంస్థలు, వాణిజ్య వ్యాపార సంస్థలు స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ప్రజలు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మిఠాయిలు పంచుకున్నారు.

రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండలంలో అన్ని ప్రభుత్వ, ప్రయివేటు విద్యాసంస్థలు, కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు దేవీ ప్రవణ్య వీరాస్వామి నాయుడు మువ్వన్నెల జెండాను ఎగురవేశారు.

నందిగామ : నందిగామ కోర్టు ఆవరణంలో సీనియర్ సివిల్ జడ్జి వి.సత్య లక్ష్మీ ప్రసన్న జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీసు నుండి గౌరవ వందనం స్వీకరించారు. నందిగామ వైసిపి కార్యాలయంలో జాతీయ పతాకాన్ని శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ ఆవిష్కరించారు. నందిగామ నియోజకవర్గ జనసేన పార్టీ ప్రధాన కార్యాలయంలో జుజ్జురు సొసైటీ చైర్మన్ షేక్ రహింతుల్లా జెండాను ఆవిష్కరించారు. నందిగామ పట్టణంలోని పదవ వార్డులో జైహింద్ హాస్పిటల్ వద్ద జాతీయ జెండాను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆమె స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ మాట్లాడారు.

నందిగామ : నందిగామ రెవెన్యూ డివిజనల్ అధికారి కె. బాలకష్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, అందరితో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం స్వాతంత్య్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు.ఉత్తమ ప్రభుత్వ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేసి సత్కరించారు. నందిగామ సబ్ జైల్‌లో జైలు సూపరింటెండెంట్ చదల సీతారామారావు త్రివర్ణ పతాకావిష్కరణ ఆవిష్కరించారు. అనంతరం ఖైదీలకు సీట్లు, పండ్లను పంపిణీ చేశారు. నందిగామ పురపాలక సంఘ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ మండవ క్రిష్ణ కుమారి ఆవిష్కరించారు. నందిగామ పశువర్ధక శాఖ కార్యాలయంలో పశువర్ధక ఉప సంచాలకులు మోజెస్ వెస్లీ త్రివర్ణ పతాకావిష్కరణ చేశారు.

ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నంలోని కోఆపరేటివ్ సొసైటీ బ్యాంకు వద్ద జెండా వందనం కార్యక్రమం జరిగింది. పశ్చిమ ఇబ్రహీంపట్నం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జాతీయ జెండాను 21వ డివిజన్ కౌన్సిలర్ జల్లి జ్యోతి ఆవిష్కరణ చేశారు. నిమ్రా విద్యా సంస్థల్లో డైరెక్టర్ డాక్టర్ తమ్మినేని నారాయణమూర్తి జాతీయ జెండా ఎగురవేశారు.జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇబ్రహీంపట్నం: కొండపల్లిలో మున్సిపల్ కమిషనర్ రమ్య కీర్తన జాతీయ జెండాను ఆవిష్కరించారు. దేశ స్వాతంత్రం కోసం అశువులు బాసిన అమరవీరుల త్యాగాలను గుర్తు చేస్తూ కొండపల్లి మున్సిపల్ వర్కర్స్ ఆధ్వర్యంలో జెండాను



నందిగామలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మహేష్ మాట్లాడుతూ స్వాతంత్య్ర ఫలాలు అందరికీ అందేలా ప్రభుత్వాలు కషి చేయాలని తెలిపారు. కొండపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు జెండా ఆవిష్కరించారు.

మైలవరం : మైలవరంలోని కోర్టు ఆవరణలో జడ్జి ఎం శైలజ జెండాను ఎగరవేశారు.

జగ్గయ్యపేట: పట్టణంలోని పలుచోట్ల ఏర్పాటు చేసిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య; మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు.

విజయవాడ సిటీ : భవానిపురంలోని ఎన్‌డిఎ కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులు యలమంచిలి సుజనా చౌదరి జాతీయ జెండాను ఎగరవేసి పశ్చిమ నియోజకవర్గ ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా వికలాంగులకు ట్రై సైకిల్స్ పంపిణీ చేశారు. ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వర దేవస్థానంలో దుర్గగుడి ఈవో వికె శీనా నాయక్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి శుభాకాంక్షలు తెలియజేశారు. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు అన్ని క్యూలైన్ల ద్వారా ఉచిత దర్శనాలకు అనుమతించారు. యాత్రికులకు ఉచితంగా ప్రసాదం పంపిణీ చేశారు. విద్యాధరపురం అరవింద్ వీధిలోని బెజవాడ రాజారావు హైస్కూల్‌లో స్కూల్ కరస్పాండెంట్ బెజవాడ రాజారావు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి ఉపాధ్యాయులు, విద్యార్థులకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. వైసిపి పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు, మేయర్ రాయన భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో స్వాతంత్య్ర దినోత్సవం వేడుకలు నిర్వహించారు.

గంపలగూడెం: మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలతో పాటు పాఠశాలల్లోనూ ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, స్వాతంత్ర దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. పలు పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులచే వివిధ



తిరువూరులో జెండా ఆవిష్కరణ

సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

విజయవాడ: విశ్వ ఆయుర్వేద పరిషత్ విజయవాడ విభాగం ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక హనుమాన్ పేటలోని దక్షిణామూర్తి హై స్కూల్ క్యాంపస్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో విశ్వ ఆయుర్వేద పరిషత్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ డాక్టర్ సాహితీ ముఖ్య అతిథిగా విచ్చేసి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్కూలు ఆవరణ నందు వివిధ రకాల ఆయుర్వేద మొక్కలను నాటారు.

బీరులపాడు : బీరులపాడు మండల పరిషత్ కార్యాలయం వద్ద మహాత్మా గాంధీ, అంబేద్కర్, జాతీయ నాయకుల చిత్రపటాలకు నివాళులర్పించి, జాతీయ జెండాను ఎగరవేశారు.

తిరువూరు : తిరువూరులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో విజ్ఞాన కేంద్రం అధ్యక్షులు సానికొమ్ము నాగేశ్వర రెడ్డి జాతీయ జెండాను కన్వీనర్ కడిమి పాపారావు, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వల్ల భనేని రవీంద్రతో కలిసి ఎగురవేశారు. బోసు బొమ్మ ఆటో స్టాండ్ సెంటర్‌లో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎంసిహెచ్.శ్రీనివాస్, ఎస్ఐ సత్య నారాయణతో కలిసి ఎగురవేశారు.

వత్సవాయి : వత్సవాయి మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ కొలుసు రమాదేవి, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐపి ఉమామహేశ్వరరావు, జిల్లా పరిషత్ హైస్కూల్ వద్ద స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్, వత్సవాయి గ్రామపంచాయతీ కార్యాలయ వద్ద గ్రామ సర్పంచి భూక్య సీతమ్మ, విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద ఏఈ వెంకటేశ్వరరావు, ప్రభుత్వ వైద్యశాల వద్ద చైర్మన్ రమాదేవి జెండాను ఎగరవేశారు.




గంపలగూడెంలో చిన్నారుల ర్యాలీ



ఇబ్రహింపట్నంలో జెండాను ఆవిష్కరణలో పాల్గొన్న నేతలు



జగ్గయ్యపేటలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న వైసిపి నేతలు


గుడివాడలో ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ వెనిగండ్ల


పామర్రులో జీవో టిక్కెట్ అందిస్తున్న ఎంఎల్ఎ

మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యం

• 'స్త్రీశక్తి' పథకం ప్రారంభోత్సవంలో మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి- కలక్టరేట్ (కృష్ణా) : ఆడ బిడ్డలను ఆర్థికంగా బలోపేతం చేసి శక్తివంతులుగా తయారు చేయాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయమని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో రాష్ట్ర మంత్రి, జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ తో కలసి స్త్రీ శక్తి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సును లాంచనంగా ప్రారంభించారు. మంత్రి స్వయంగా కండక్టర్ దుస్తులు వేసుకొని కాసేపు మహిళలకు స్త్రీ శక్తి టికెట్లు అందజేసి నగరంలో ప్రయాణం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్ర మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ ఉద్యోగానికో, పనికో లేదా బంధువుల ఇంటికి వెళ్లడానికో ప్రతి ఒక్కరికి బస్సు ప్రయాణం వలన కనీసం నెలకు 1000 రూపాయల నుంచి 1500 రూపాయలు ఖర్చవుతుందన్నారు. ఈ పథకం వలన ఆ డబ్బంతా మహిళలకు ఆదా అవుతుందని, ఆ డబ్బుతో ఇంకా ఏదైనా మంచి కార్యక్రమానికి సద్వినియోగం చేసుకోవచ్చన్నారు. రాష్ట్రంలో 11,500 ఆర్టీసీ బస్సులు ఉన్నాయని, అందులో 74 శాతం బస్సులు అనగా 8,500 బస్సులను మహిళలకు ఉచిత బస్సు కోసం కేటాయించారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ స్వాతి, ఆర్టీసీ ఆర్ఎం వెంకటేశ్వర్లు, డి ఎం పెద్దిరాజు, నగర కార్పొరేటర్ సమతా కీర్తి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి- అవనిగడ్డ :** ఉచిత బస్సు పథకాన్ని అవనిగడ్డ ఆర్టీసీ డిపో లో అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ శుక్రవారం ప్రారంభించారు. అనంతరం బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం టికెట్లు అందజేశారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారి పి సాయిబాబు, నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రాం, తెలుగు మహిళా జిల్లా అధ్యక్షురాలు తలసిల స్వర్ణలత పాల్గొన్నారు **ప్రజాశక్తి- బంటుమిల్లి :** స్త్రీశక్తి పథకాన్ని బంటుమిల్లిలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో పెడన శాసనసభ్యులు కాగిత కష్ణ ప్రసాద్ శుక్రవారం ప్రారంభించారు. కూటమి నాయకులు, కార్యకర్తలు, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి పామర్రు :** మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం (స్త్రీ శక్తి)పథకాన్ని స్థానిక ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా శుక్రవారం ప్రారంభించారు. కృష్ణా డెల్టా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, జనసేన ఇన్చార్జి తాడిశెట్టి నరేష్, మహిళా టిడిపి నేతలు మైనేని ఇందిరా దివ్య, లాజరస్ పున్నమ్మ పాల్గొన్నారు. **ప్రజాశక్తి- గన్నవరం :** గన్నవరం ఆర్టీసీ బస్టాండ్లో ఎమ్మెల్యే యార్లగడ్డ ప్రారంభించారు. అనంతరం మహిళలతో కలిసి బస్సులో ప్రయాణించారు. టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడివాడ :** స్థానిక బస్సుస్టాండ్లో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావుతో కలసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము స్రీ శక్తి పథకాన్ని ప్రారంభించారు. అనంతరం గుడివాడ నుండి విజయవాడ వెళ్లే పల్లే వెలుగు బస్సును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, పిన్నమనేని బాబ్జీ వాసే మురళీ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఈ పంట నమోదు పరిశీలన

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం వ్యవసాయ సబ్ డివిజన్, సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం .సునీల్ అల్లాపురం, బుద్దవరం గ్రామాలలో ఈ -పంట నమోదు ప్రక్రియను శుక్రవారం పరిశీలించారు. గ్రామ వ్యవసాయ సహాయకులు అందరూ, గ్రామాల్లో వేసిన పంటలన్నింటినీ ఈ -పంట నమోదు చేయాలని సూచించారు. పంటవేసిన ప్రతి పొలాన్ని ఈ పంటలో నమోదు చేయాలన్నారు. రైతులకు సంబంధించిన అనేక ప్రభుత్వ పథకాలకు, ఈ -పంట డేటాను ఆధారంగా తీసుకోవడం జరుగుతుందని, కావున ఈ -పంట నమోదును తప్పులు జరగకుండా జాగ్రత్తగా చేయాలని సూచించారు. అదేవిధంగా గ్రామ వ్యవసాయ సహాయకులు పంట పొలాల్లో చీడపీడలను గుర్తించిన ఎడల, ఆపైమ్స్ 2.0 యాప్ లో నమోదు చేసి, చీడపీడల ఫోటోలను కూడా అప్లోడ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో గన్నవరం మండల వ్యవసాయ అధికారి శివప్రసాద్ పాల్గొన్నారు.


వరద ప్రాంతాల్లో పర్యటిస్తున్న ఎంఎల్ఎ బుద్ధప్రసాద్

అచ్యుతరామయ్య ప్రతిభా పురస్కారాలు అందజేత

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి జిల్లా పరిషత్ హైస్కూల్లో కంఠం లేని అచ్యుతరామయ్య స్మారక విద్యార్థి ప్రతిభా పురస్కార అవార్డులు విద్యార్థులకు 70 వేల రూపాయల ప్రతిభా పురస్కారాలను విద్యార్థులకు అందజేశారు. అచ్యుతరామయ్య కుటుంబ సభ్యులు పాల్గొని పాఠశాలలో మెరిట్ విద్యార్థులకు ముగ్గురికి నగదు బహుమతులు ముగ్గురికి అందజేశారు. మల్లవోలు మౌనిక, హాసిని, అఖిల కు సైకిళ్లు అందించగా ట్రిబుల్ ఐటీ లో సీటు సాధించిన ముగ్గురు విద్యార్థులు దాసిబ్యుల, పామర్తి నాగ శివ జ్యోతి ,కంచర్ల చేతన సౌమ్య లకు ఒక్కొక్కరికి పదివేల రూపాయలు చొప్పున అందజేశారు. మోపిదేవి జడ్పిటిసి సభ్యులు మేడబ లిమి మల్లికార్జునరావు, గ్రామ పంచాయతీ సర్పంచ్ నందిగం మేరీ రాణి, టిడిపి నాయకులు రావి నాగేశ్వరరావు, పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ చిరువోలంక శ్రీలక్ష్మి, నందిగం అభిషేక రావు తదితరులు పాల్గొన్నారు.

కొండలమ్మ ఆలయంలో పూజలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని వేమ వరం గ్రామంలో ఉన్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు ఘనంగా నిర్వహించారు. అంనతరం అన్నప్రసాద వితరణ జరిగింది. దర్శనానికి విచ్చేసిన భక్తులకు ఏ విధమైన అసౌకర్యాలు, అవాంఛనీయ, సంఘటనలు కలగకుండా గుడ్లవల్లేరు ఎస్సై ఎన్ వివి సత్యనా రాయ ణ బందోబస్తు ఏర్పాట్లు చేశారు. ఆలయ కార్యని ర్వహ ణాధికారి ఆకుల కొండలరావు ఏర్పాట్లు పర్య వేక్షించారు.

అలాగే మండలంలోని డోకిపర్రు మహా క్షేత్రంలో సామూహిక వరలక్ష్మీ వ్రత పూజను శుక్రవారం కన్నుల పండు వగా నిర్వహించారు. పూజలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త సుధా రెడ్డి, నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతులు, పీ ప్రసన్న, మహిళా భక్తులు పాల్గొన్నారు. వరలక్ష్మీ వ్రత పూజను పురస్కరించుకుని డోకిపర్రు మహాక్షేత్రాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలు, పుష్పాలతో అలంకరించారు. ఆయాల ధర్మకర్తలు పీ వీ కష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతులు పాల్గొన్నారు. పూజ అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.


డోకిపర్రు మహా క్షేత్రంలో...

అన్నక్యాంటీన్ నిర్మాణానికి భూమిపూజ

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానం పక్కనే నూతనంగా ఏర్పాటు చేయనున్న అన్న క్యాంటీన్ భవన నిర్మాణానికి శు క్రవారం సాయంత్రం యార్లగడ్డ టిడిపి నాయకులతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకట్రావ్ మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలోని గన్నవరం, రామవరప్పాడు రెండుచోట్ల అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించగా తొలి విడతలో నియోజకవర్గ కేంద్రమైన గన్నవరంలో అన్న క్యాంటీన్ మంజూర అయిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు గోడపాటి తులసి మోహన్ సెక్రటరీ బోడపాటి రవి, జనసేన నియోజకవర్గం సమన్వయకర్త చలమలశెట్టి రమేష్ బాబు, చీమాట రవి వర్మ, టిడిపి నాయకులు ఆళ్ల గోపాలకష్ణ పాల్గొన్నారు.

వరద ప్రాంతాల్లో ఎంఎల్ఎ పర్యటన

ప్రజాశక్తి-అవనిగడ్డ : కృష్ణా నదికి వచ్చిన వరదకు గురైన నది గర్భంలోని పాత ఎడ్ల లంక దివి గ్రామాన్ని ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ పరిశీలించారు. శుక్రవారం ఆ గ్రామానికి వెళ్లి వరద కోతకు గురవుతున్న గ్రామాన్ని నది అంచు వెంబడి గహాల పరిస్థితిని పరిశీలించారు. వీఆర్ఏ నివసించే ఇల్లు నదిలోకి కూలిపోయేందుకు సిద్ధంగా ఉందని తాసిల్దార్ నాగమల్లేశ్వరరావు తెలిపారు. దీనితో నది కోత బాధితులకు ఇళ్ల స్థలాలు కేటాయించి గహ నిర్మాణాలకు ప్రభుత్వ పథకం లబ్ధి చేకూర్చాలని బుద్ధప్రసాద్ ఆదేశించారు. నది వరద తగ్గి రేవు బాట పునరుద్ధరించే వరకు బోటు సౌకర్యం కొనసాగించాలని సూచించారు. రెవెన్యూ పోలీస్ పంచాయతీరాజ్ వైద్య ఆరోగ్య శాఖలు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న సహాయక చర్యలను ఎమ్మెల్యే పరిశీలించారు. ఎస్సై శ్రీనివాస్ ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు. అలాగే అశ్వరావుపాలెం ఒకటో నెంబర్ వంటకాలువపై కూలిపోయిన వంతెనను బుద్ధ ప్రసాద్ పరిశీలించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కాలువపై వంతెన కూలిపోవడంతో పాటు ఆ ప్రాంతంలోని పంట పొలాలన్నీ నీట మునిగాయి. దీనిని పరిశీలించిన ఎమ్మెల్యే అధికారులకు ఫోన్ చేసి సమస్యల పరిష్కారానికి అంచనాల రూపొందించాలని ఆదేశించారు.

రైతుల సంక్షేమానికి కృషి

• పలుచోట్ల పిఎసిఎస్ చైర్మన్ల ప్రమాణ స్వీకారం


చల్లపల్లి మండలం మంగళాపురంలో బాధ్యతలు స్వీకరిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-చల్లపల్లి : రైతుల సంక్షేమానికి, ఆదర్శవంతమైన సొసైటీగా మంగళాపురం సొసైటీని నిలిపేందుకు యిఔషిచేస్తామని సొసైటీ చైర్ పర్సన్ పరుచూరి వెంకటేశ్వర రావు అన్నారు. మంగళాపురం సొసైటీ చైర్ పర్సన్ గా నియమితులైన పరుచూరి వెంకటేశ్వర రావు , పర్సన్లు గొరిపర్తి వెంకటేశ్వర రావు , నిడమానూరి జగన్ మోహన రావు కలిసి శు క్రవారం సొసైటీలో బాధ్యతలు స్వీకరిం చారు. ఈ సందర్భంగా సీఈవో చంద్ర రవి కుమార్ , ఎంపిటీసీ సభ్యరాలు పిట్టు వెంకటేశ్వరమ్మ, కిలారు పూర్ణచంద్ర రావు, మాలెంపాటి వేణు గోపాల్ , ముక్కు వెంకటేశ్వర రావు తదితరులు సొసైటీ చైర్ పర్సన్, పర్సన్లను అభినందించారు.

వల్లూరుపాలెం పిఎసిఎస్ అధ్యక్షులు కోటి బాబు ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : వల్లూరు పాలెం గ్రామ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం పాలకమండలి అధ్యక్షులుగా ఆచంట కోటేశ్వరరావు శు క్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. డైరెక్టర్లుగా జిడుగు శ్రీనివాసరావు,జుజ్జువరపు సంసోన్ ప్రమాణ స్వీకారం చేశారు. పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా,రాష్ట్ర గౌడ్ కార్పొరేషన్ చైర్మన్ వెంకట గురుమూర్తి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు చింతపల్లి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ చెన్నుపాటి పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

పెనమకూరు పీఎస్ఎస్ అధ్యక్షులుగా మరీదు ధర్మారావు ప్రమాణ స్వీకారం

పెనమకూరు పిఎస్ఎస్ అధ్యక్షులుగా మరీదు ధర్మారావు శుక్రవారం ప్రమాణస్వీకారం చేశారు. మండల టిడిపి అధ్యక్షులు వీరపనేని శివరాం ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ ప్రమాణ స్వీకారం కార్యక్రమం జరిగింది. సభ్యులుగా వల్లూరు శామ్యూల్,లింగాల కోటేశ్వరరావు ప్రమాణ స్వీకారం చేశారు. **ప్రజాశక్తి-ఘంటసాల :** రైతుల సంక్షేమానికి కృషి చేస్తానని శ్రీకాకుళం పిఎసిఎస్ అధ్యక్షులు తిరుమలశెట్టి రాంబాబు అన్నారు. ఘంటసాల మండలం శ్రీకాకుళం సొసైటీ చైర్ పర్సన్ గా నియమితులైన తిరుమలశెట్టి రాంబాబు, పర్సన్లు డొక్కు భీమరాజు, గోపు రాఘవ రాజుతో కలిసి శుక్రవారం సొసైటీలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రమాణ స్వీకార కార్యక్రమానికి విచ్చేసిన ఏఎంసి చైర్మన్ తోట కనకదుర్గ మాట్లాడుతూ రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అత్తలూరి గోపీచంద్, శ్రీకాకుళం, తెలుగు రావుపాలెం గ్రామ సర్పంచులు ముప్పనేని రవి ప్రసాద్, రాచూరి ప్రసాద్ బాబు, డిసి వైస్ చైర్మన్ సుగ్గన రాంబాబు, పాల్గొన్నారు.

ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ



ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : పంద్రాగస్టు స్వాతంత్ర్య దినోత్సవ వేడు కలను శుక్రవారం మచిలీపట్నంలో ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. మచిలీ పట్నం నగరంలోని మహ మ్మదీయ ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగరవేసి విద్యార్థులకు మిఠాయిలు పంచి దేశభక్తిని చాటు కున్నారు. కృష్ణాజిల్లా సిఐటియు కోశాధికారి బూర సుబ్రహ్మణ్యం, మచిలీపట్నం సిఐటియు నగర కన్వీనర్ చిరువోలు జయరావు, మహమ్మదీయ ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు మహమ్మద్ రజా,హుస్సేన్, షేక్ బాజీ తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లపై పని భారం తగ్గించాలి

- యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కమల



సమావేశంలో మాట్లాడుతున్న యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కమల

ప్రజాశక్తి - రెడ్డిగూడెం

ఆశా వర్కర్లపై పని భారం తగ్గించాలని ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కమల తెలిపారు. ఆశ వర్కర్స్ యూనియన్ పిహెచ్‌సి మహాసభను రెడ్డిగూడెం మండల కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. సమావేశంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ కమల, సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్ సుధాకర్ పాల్గొని మాట్లాడారు. ఆశ వర్కర్లపై తీవ్ర పని భారం పడతుందని తెలిపారు. వేతనాలు జానెడు, పనులు బారెడు అన్నట్లుగా ఉందన్నారు. ప్రభుత్వం కార్మికుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తోందని, 44 లేబర్ చట్టాలు రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లు తీసుకువచ్చి కార్మికుల హక్కులపై కత్తి మోపారు ఆవేదన వ్యక్తం చేశారు. స్కీమ్ వర్కర్లపై పని భారం తీవ్ర స్థాయిలో పెరిగిందని, కనీస వేతనం చట్టం అమలు చేసే పరిస్థితి లేదని తెలిపారు. కార్మిక వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న ప్రభుత్వాలకు వ్యతిరేకంగా భవిష్యత్తులో ఉద్యమాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్ సుధాకర్, ఆశ వర్కర్ సీనియర్ జిల్లా అధ్యక్షురాలు ప్రత్తిపాడు జ్యోతి, పి వరలక్ష్మి, ఎం తిరుపతమ్మ, సంధ్య, వాణి, రజిని పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షురాలుగా పి వరలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా ఎం తిరుపతమ్మ, కోశాధికారిగా సంధ్య, ఉపాధ్యక్షురాలుగా కె రజిని, ఇ శ్రీదేవి, సహాయ కార్యదర్శిగా వాణి, సహాయ కార్యదర్శిలుగా పి దేవమణి, మరియమ్మ, కమిటీ సభ్యులుగా కె సుధారాణి, ఎ ఆదిలక్ష్మి, ఎం.కనకరత్నం, కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.



వేడుకల్లో పాల్గొన్న చిన్నారులు

విజ్ఞాన్‌లో వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

శ్రీ కృష్ణుని జన్మదినాన్ని పురస్కరించుకొని విజ్ఞాన్ హైస్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకులు శుక్రవారం కనుల పండుగగా జరిగాయి. స్కూల్ డైరెక్టర్ తన్నీరు సుధారాణి మాట్లాడుతూ భారతీయ సంప్రదాయంలో అన్ని మతాల సారం ఒకటేనని, కనుకనే మన పాఠశాలలో అన్ని పండుగల విశిష్టతలను తెలుసుకోవాలనే ఉద్దేశ్యంతో అన్ని మతాల వేడుకలను జరుపుతామని తెలిపారు.

ఒంటిమిట్ట, పులివెందులలో ప్రజాస్వామ్యం ఖూనీ : వైసిపి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

ఒంటిమిట్ట, పులివెందులలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని వైసిపి జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు అన్నారు. స్థానిక వైసిపి పార్టీ కార్యాలయంలో ఆయన శుక్రవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ప్రజల్లో ఉన్న ఆదరణ చూసి ఓర్వలేక పులివెందుల జడ్‌పిటిసి ఉప ఎన్నికల్లో అధికార బలంతో రిగ్గింగ్ చేసి గెలిచారని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఎంత అపహాస్యం అయ్యిందో పులివెందుల జడ్పిటిసి ఎన్నికలే నిదర్శమని అన్నారు. టిడిపి గుండాలు దాడులు చేసి గాయపడిన వైసిపి వారిపైనే ఎస్సి, ఎస్‌టి యాక్ట్ కింద కేసులు పెట్టడం దుర్మార్గమని అన్నారు.

ఉన్నత చదువుల్లోనూ రాణించాలి

ప్రజాశక్తి-గంపలగూడెం

విద్యార్థులు ఉన్నత చదువుల్లో రాణించి మంచి భవిష్యత్తును ఏర్పాటు చేసుకోవాలని సత్యాల పాడు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చావా సతీష్ అన్నారు. గడిచిన ఏడాది పదవ తరగతి పరీక్షల్లో ప్రతిభను కనబరిచిన ఇద్దరు విద్యార్థులకు కామసాని అనంతమ్మ ట్రస్ట్ ద్వార ప్రోత్సాహకాలు అందజేశారు. గ్రామానికి చెందిన కామసాని హనిమిరెడ్డి కుమారులు సత్యనారాయణ రెడ్డి రామకష్ణారెడ్డి (యూఎస్ఏ)లు రూ.50 వేలు, రూ.30 వేల చొప్పున నగదు బహుమతులతో పాటు, వారి వంశస్తులైన అవులూరి నారాయణరెడ్డి స్మారకార్థం మెడల్స్‌ను అందజేశారు.

పాఠశాలకు కంప్యూటర్ అందజేత

ప్రజాశక్తి- నందిగామ

నందిగామ పట్టణం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 2004- 05 పదో తరగతి చదివిన విద్యార్థినులంతా కలిసి జిల్లా పరిషత్ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మికి కంపూటర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ పాఠశాలల్లో కంప్యూటర్ విద్యార్థులకు విద్యను అందించడానికి నైపుణ్యాలను నేర్చుకోవడానికి సహాయపడుతుందని, నేటి ప్రపంచంలో కంప్యూటర్ నైపుణ్యాలు విద్యార్థులకు చాలా అవసరమని తెలిపారు. పాఠశాలల్లో కంప్యూటర్‌ను అందించడం ద్వారా విద్యార్థులు డిజిటల్ ప్రపంచంలో రాణించటానికి అవసరమైన నైపుణ్యాలు నేర్చుకోవచ్చని తెలిపారు. భవిష్యత్తులో విద్యార్థులు చదువుకునే ఉన్నత స్థానాల్లోకి వెళ్లి వేరే విద్యార్థులకు సహాయపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉస్మాన్, కొండ, కాలేషా , మురళి, వరలక్ష్మి, అనూష, లక్ష్మి, బిందు, అంకు, రామారావు, జానీ, కరీముల్లా పాల్గొని విద్యార్థులందరూకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

మహిళలు స్వయం సమృద్ధి సాధించాలి

ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



స్త్రీశక్తి పథకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

మహిళలు స్వయం సంమృద్ధి సాధించాలని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ అన్నారు. 'స్త్రీశక్తి' పథకాన్ని జగ్గయ్యపేట పట్టణ ఆర్టీసీ బస్టాండ్‌లో ఉచిత బస్సు సేవలను కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం శ్రీ రఘురామ్, శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివద్ధి, భద్రత, సౌకర్యం కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోంది. ఈ స్త్రీశక్తి పథకం వలన ఉద్యోగాలు, విద్య, వైద్యం వంటి అవసరాల కోసం ప్రయాణించే మహిళలకు ఆర్థిక భారం తగ్గుతుంది. మహిళలు స్వయం సమద్ధి సాధించడానికి ఇది ఒక కీలక అడుగు. మన సమాజం ముందుకు సాగాలంటే మహిళలు శక్తివంతం కావాలి" అని అన్నారు. కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురామ్ మాట్లాడుతూ స్త్రీశక్తి పథకం మహిళల రవాణా సౌలభ్యం మాత్రమే కాక, వారి ఆర్థిక, సామాజిక స్థితి మెరుగుపడటానికి దోహదపడుతుంది.

దర్జీలకు రుణాలివ్వండి : సిఐటియు

ప్రజాశక్తి - తిరువూరు

దర్జీలకు కార్పొరేషన్ల ద్వారా రుణాలు మంజూరు చేసి ప్రభుత్వం వారిని ఆదుకోవాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సిహెచ్.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. తిరువూరు సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు టైల ర్స్ యూనియన్ (సీఐటీయూ) సమావేశం శుక్ర వారం యూనియన్ అధ్యక్షులు కోట శాంత కుమారి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ రెడీమెడ్ దుస్తులు వచ్చిన తరువాత దుస్తులు కట్టించుకునే వాళ్ళ సంఖ్య తగ్గిపోవడంతో ట్రైలర్లు పరిస్థితి దుర్భరంగా మారిందన్నారు. కాబట్టి టైలర్లకు కార్పొరేషన్లు లోన్లు ఇవ్వాలని, గత ప్రభుత్వ మాదిరిగా టైలర్ల కు సంవత్సరానికి రూ. 10,000 ఇవ్వాలని, టైలర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. యూనియన్ గుర్తింపు కార్డులను టైలర్లకు అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బి.వెంకటేశ్వ రరావు, యూనియన్ కార్యదర్శి ఐ.రాజేశ్వరి, సీనియర్ టైలర్ పి.తులసీరాణి, టైలర్స్ యూనియన్ నేత సత్తార్ పాల్గొన్నారు.

విద్యతోనే అభివృద్ధి సాధ్యం

చెట్టినాడు సిమెంట్స్ వైస్ ప్రెసిడెంట్

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

ప్రభుత్వం, ప్రభుత్వేతర సంస్థలు అందిస్తున్న సహకారంతో బాల బాలికలు ఉన్నత స్థితికి చేరుకోవాలని చెట్టినాడు సిమెంట్స్ వైస్ ప్రెసిడెంట్, గండ్రాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి సుర యోగేంద్ర వీరయ్య పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. విద్యతోనే అభివద్ధి సాధ్యపడుతుందన్నారు.

పదో తరగతి విద్యార్థులకు నగదు బహుమతి

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 2025 పదో తరగతిలో మొదటి మూడు స్థానాలు సాధించిన విద్యార్థులకు టిడిపి యువ నాయకుడు బొమ్మిన కోటేశ్వరరావు నగదు బహుమతి అందజేశారు. ఈ పాఠశాలలో మొదటి స్థానం సాధించిన వారికి రూ.10 వేలు, ద్వితీయ స్థానం సాధించిన వారికి రూ.8 వేలు, తతీయ స్థానం సాధించిన వారికి రూ.6 వేల చొప్పున నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి, సుబ్బారెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు ధర్మశీల తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి విరాళం అందజేత

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

జగ్గయ్యపేట మండలంలోని తిరుమలగిరి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న నిత్యాన్నదాన పథకానికి పెనుగంచిప్రోలుకు చెందిన మురుకుట్ల గోపి, ప్రీతి నూతన దంపతులు 10,116 రూపాయలు విరాళంగా అందజేశారు. దాతలకు శ్రీ స్వామివారి ప్రసాదములు అందజేయడం జరిగినదని ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వహణ అధికారి, ధర్మకర్తల మండలి చైర్మన్ కె రవీంద్ర భరద్వాజ్ తెలిపారు.

సిపిఎం సానుభూతిపరుడు అర్జున్‌రావు మృతి

ప్రజాశక్తి- వత్సవాయి

వత్సవాయి మండలం మంగోల్లు గ్రామానికి చెందిన సిపిఎం సానుభూతిపరుడు కాకర్ల అర్జున్‌రావు(67) శుక్రవారం గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న పార్టీ నాయకులు దేవినేని లక్ష్మీనారాయణ, కనకపుడి పటేల్, నెల్లూరు మాధవరావు మతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. దేవినేని లక్ష్మీనారాయణ పార్టీ జెండాను కప్పారు. ఆయనకు భార్య సంపత్మ్మ, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు.

నూజివీడు ట్రిబుల్ ఐటిలో సీటు సాధించిన విద్యార్థికి అభినందన

ప్రజాశక్తి- నందిగామ

నూజివీడు ట్రిబుల్ ఐటిలో సీటు సాధించిన విద్యార్థి షేక్ నజీర్ బాబును శుక్రవారం తోటరావులపాడు గ్రామ సర్పంచి ములకలపల్లి లక్ష్మీ సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్‌కె.నజీర్ బాబును పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ కె.రాజశేఖర్, ప్రధానోపాధ్యాయులు జి.సుధాకర్‌తో పాటు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ పతాకావిష్కరణ చేశారు.

వాడవాడలా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు


కలెక్టరేట్లో జెండా ఆవిష్కరిస్తున్న ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ

కృష్ణాజిల్లా వ్యాప్తంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. బందరులోని పోలీసు కవాతు మైదానంలో జరిగిన వేడుకల్లో మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొని జెండా ఆవిష్కరించారు. అలాగే జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద జెండా వందనాలు జరిగాయి.

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : మన దేశం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అని, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ప్రతి ఒక్కరిలో దేశభక్తిని పెంపొందించాలని, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమ పథకాలను అందిపుచ్చుకొని అబివృద్ధి చెందాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ ప్రజలకు పిలుపునిచ్చారు .శుక్రవారం కలెక్టరేట్ ప్రాంగణంలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు.. కె ఆర్ ఆర్ సి ఎస్ డి సి శ్రీదేవి, విపత్తుల నిర్వహణ సంస్థ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ నారాయణ, కలెక్టరేట్ ఏవో రాధిక, ఉప విద్యాశాఖ అధికారి శేఖర్ సింగ్, పాల్గొన్నారు.

అలాగే కష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంక్లో నిర్వహించిన వేడుకల్లో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్ జెండా ఎగురవేశారు. నాబార్డ్ డి జీ ఎం మిలిన్ సౌ లస్కర్ జనరల్ మేనేజర్ రంగబాబు,బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి మచిలీపట్నం అర్బన్ :** మచిలీపట్నం జనసేన పార్టీ కార్యాలయంలో శుక్రవారం నియోజకవర్గం ఇంచార్జ్, డిసిఎంఎస్ చైర్మన్ బండి రామకష్ణ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. ఈకార్యక్రమంలో వీర మహిళలు గోపిశెట్టి అంజలి,ఎన్నెటి సునీత, ఫాతీమా, గడ్డం రాజు పాల్గొన్నారు. అలాగే మచిలీపట్నం లేడీ యాంప్తుల్ బాలికల కళాశాలలో కళాశాల అభివద్ధి కమిటీ మాజీ కార్యదర్శి కొల్లు శ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. కళాశాల అభివద్ధి కమిటీ మాజీ సభ్యులు సీనియర్ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ, కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు **ప్రజాశక్తి-నందివాడ** : మండలంలోని ఇలపర్రు పంచాయతీ లక్ష్మీనరసింహాపురం గ్రామంలో సోషల్ వర్కర్ ఎండ వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పాఠశాల ఎస్ఎంటి చైర్మన్ అన్నేపు చిన్నరాయుడు తో కలిసి జాతీయ జెండాను ఎగరవేసి మహనీయుల చిత్రపటాలకు నివాళులర్పించారు. అనంతరం పాఠశాలకు మహనీయుల చిత్రపటాలని బహుకరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తమ్మినేని రోమేశ్వరరావు, పమిడి పెంటయ్య పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉంగుటూరు** : మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ వడ్లమూడి సరోజినీ జాతీయ జెండా ఎగరవేశారు, పెద్ద ఆవుటపల్లి, తుట్టగుంట, వెన్నూతల, వెల్దిపాడు, తేలప్రోలు, మానికొండ తదితర గ్రామాల సర్పంచ్లు బి తిరపతమ్మ, బి క్రిష్ణారెడ్డి, టివి రామ్మోహన్ రావు, బి నాగేశ్వరావు, లాం ధిభోరా, ఎన్ స్వర్ణలత జాతీయ జెండా ఎగరవేశారు. ఎంపిడిఓ ఇ సత్యకుమార్, డిప్యూటీ ఎంపిడిఓ వి ధిలీఫ్ కుమార్,ఎపిఓ టి వినీలపాల్గొన్నారు.

ప్రజాశక్తి-గన్నవరం : స్థానిక వి. యస్. సెయింట్ జాన్స్ మాధ్యమికోన్నత పాఠశాలలో వివిధ స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణాలు అలరించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న పాఠశాల డైరెక్టర్ రెవ. బ్రదర్ బాలశౌరి, పాఠశాల. ప్రిన్సిపాల్ రెవ. బ్రదర్. సంతోష్ కుమార్ ఫతాకావిష్కరణ గావించారు. కేసరపల్లి వికేఆర్ కళాశాలలో కరస్పాండెంట్ రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో మెరిట్ విద్యార్థులకు సర్టిఫికెట్లు, నగదు రివార్డులు అందజేశారు. ప్రిన్సిపాల్ డి శ్రీనివాసరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి మొవ్వ:** స్థానిక అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో పెదపూడి-కూచిపూడి సెంటర్లో ఉన్న బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అంబేద్కర్ విగ్రహానికి జడ్పీ కో ఆప్షన్ సభ్యులు వేమూరి పరిశుద్ధరాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కూచిపూడిలోని సిలికానాంధ్ర సంజీవిని హాస్పిటల్ లో రోగులకు, పారిశుద్ధ్య కార్మికులకు పండ్లు పంపిణీ చేశారు. మొవ్వ మండల అంబేద్కర్ యూత్ సభ్యులు బండి సహదేవుడు, వరిగంజి నాగేంద్రం, కూరపాటి బాలకష్ణ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మోపిదేవి** : మోపిదేవి తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ డి వనజాక్షి, జిల్లా కేంద్ర సహకార బ్యాంక్లో మేనేజర్ సల్మానా సుల్తానా సయ్యద్ జాతీయ జెండాను ఎగరవేశారు. రెవెన్యూ సిబ్బంది వీఆర్వోలు, వీఆర్ఏలు పాల్గొన్నారు.**ప్రజాశక్తి-గుడ్లవల్లేరు** : గుడ్లవల్లేరు శ్రీ సాయి విద్యానికేతన్ అధినేత శింగంశెట్టి ఆదినారాయణ(చిన మాస్టారు) ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన వేడుకల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ కొడాలి సురేష్, ఎంపీడీవో మహమ్మద్ ఇమ్రాన్, తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ లోకరాజు, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై ఎన్ వివి సత్యనారాయణ, పలు ప్రభుత్వ కార్యాలయం వద్ద ఆ అధికారులు జాతీయ జెండా ఎగురవేశారు. **ప్రజాశక్తి-చల్లపల్లి** : స్థానిక విజయ అకాడమీలో 79వ స్వాతంత్ర వేడుకలో పాల్గొన్న చల్లపల్లి సిఐ కె. ఈశ్వరరావు పాల్గొని మాట్లాడారు. చల్లపల్లి ఉప సర్పంచ్ ముమ్మనేని రాజ్ కుమార్, కరస్పాండెంట్ గొర్రెపాటి వెంకట రామకష్ణ, ప్రిన్సిపల్ నాగళ్ళ భీమారావు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే చల్లపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కోట విజయ రాధిక జాతీయ జెండా ఎగురవేశారు. ఎంపీడీఓ ఏవి.రమణ, ఎంపీటీసీలు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

అలాగే పోగోలు ఎన్టీఆర్ మోడల్ స్కూల్లో జరిగిన వేడుకల్లో హైకోర్టు మాజీ న్యాయమూర్తి టి.జస్టిస్ అనిల్ చౌదరి పాల్గొని విద్యార్థులకు సజనాత్మకమైన సందేశం అందించారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి** : మండలతంలోని సెయింట్ జాన్స్ స్కూల్లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాఠశాల డైరెక్టర్ సబ్జా జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం విద్యార్థులు భారతమాత , మహాత్మా గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, సుభాష్ చంద్రభోస్, లాలాలజపతిరాయ్, భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్, సరోజినీ నాయుడు, దుర్గాభాయ్ దేశముఖ్, ఝాన్సీ లక్ష్మి భాయ్ మొదలైన వివిధ స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో అందరిని అలరించారు. స్కూల్ డైరెక్టర్ సాబుజాన్, ఝాన్సీ సాబు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

అలాగే కొమ్మారెడ్డి స్కూల్లో డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ జాతీయ జెండాను ఎగురవేశారు.అనంతరం విద్యార్థులు సుమారు 120 మంది భారతమాత , మహాత్మా గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, సుభాష్ చంద్రభోస్, లాలాలజపతిరాయ్, భగత్ సింగ్ మొదలైన వివిధ స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో అలరించారు. స్కూల్ సెక్రెటరీ, కరెస్పొండెంట్ కె. యస్. వి. జి. శోభ డైరెక్టర్ కొమ్మారెడ్డి చైతన్య, వైస్ ప్రిన్సిపాల్ శ్రీ కొమ్మారెడ్డి హరణి పాల్గొన్నారు. **ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ :** మచిలీపట్నం నార్త్, సౌత్ తహసిల్దార్ కార్యాలయాల వద్ద నార్త్ తహసిల్దార్ నాగభూషణం, సౌత్ తహసిల్దార్ మధుసూదనరావులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. డి టి సత్యనారాయణ, ఆర్ ఐ శ్యామ్ పాల్గొన్నారు.

అలాగే మచిలీపట్నం తపాలా విభాగ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసెస్ శ్రీ బి. శ్రీనివాసరావు హెడ్పోస్ట్ ఆఫీస్ నుండి కొనేరు సెంటర్ వరకు త్రివర్ణ పతాక ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో భారత దేశ భూస్వరూపాన్ని చిత్రరూపంలో రూపొందించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా వివిధ శాఖలలో ప్రతిభ కనబర్చిన ఉత్తమ ఉద్యోగులకు అవార్డులు అందించారు. ఆంధ్రప్రదేశ్ సర్కిల్ కార్యాలయం అసిస్టెంట్ డైరెక్టర్ జి శివ నాగరాజు, సబ్ డివిజనల్ హెడ్స్ టి నాగరాజు, కె.వి. కిరణ్ కుమార్, జి.వి. బెనర్జీ, హెడ్ పోస్ట్ మాస్టర్ ఎం. శివ ప్రసాద్ బాబు పాల్గొన్నారు .**ప్రజాశక్తి-పామర్రు** : దేశంలో ప్రజలందరూ కులమతాలకు అతీతంగా జరుపుకునే ఏకైక పండుగ స్వాతంత్ర దినోత్సవం అని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నారు. స్థానిక ఆయన కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో తూర్పు కష్ణ డెల్టా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు చాట్ల పెద్ద రమేష్ , మార్కెటింగ్ యాడ్ చైర్మన్ జన్ను శోభన్ బాబు, పాల్గొన్నారు. అదేవిధంగా పామర్రు నియోజకవర్గ జనసేన కార్యాలయం వద్ద పార్టీ ఇన్చార్జి తాడిశెట్టి నరేష్ జాతీయ జెండానుఎగురవేశారు.పామర్రు ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ. దాసరి అశోక్ కుమార్, ఎంపీడీఓ కాంద్రు జ్యోతి,డిప్యూటీ ఎంపీడీఓ గుత్తికొండ కిషోర్, అలాగే రెవిన్యూ కార్యాలయం వద్ద తాసిల్దార్ రవికాంత్, ఆర్ఐ.రాము జెండాను ఎగరవేశారు. **ప్రజాశక్తి-తోట్లవల్లూరు** : పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు కుమార్ రాజా స్థానిక దళితవాడలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపీడీవో కార్యాలయంలో రవికాంత్ అధ్యక్షతన మండల అధ్యక్షురాలు ఏడుపుగంటి రాజామణి, తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ కుసుమకుమారి, పోలీస్ స్టేషన్ లో ఎస్సై సిహెచ్ అవినాష్, సిఐ కార్యాలయంలో వై.చిట్టి బాబు, మండలంలోని అన్ని పాఠశాలలలో, పంచాయతీ కార్యాలయాల వద్ద, పిఎసిఎస్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. **ప్రజాశక్తి-గుడివాడ** : స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో బాలసుబ్రహ్మణ్యం, స్థానిక ఏలూరురోడ్డులోని కోర్టు భవన సముదాయాల ఆవరణలో 11వ అదనపు జిల్లా న్యాయమూర్తి జి.సుబ్రహ్మణ్యం, ఏలూరురోడ్డులోని టిడిపి నియోజకవర్గ కార్యాలయం వద్ద ఎంఎల్ఏ వెనిగండ్ల రాము, స్థానిక తాహశీల్దార్ కార్యాలయం వద్ద తాహశీల్థార్ కిరణ్, ఏరియా ఆసుపత్రిలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. అలాగే స్థానిక నందమూరి తారకరామారావు క్రీడాప్రాంగణము కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, స్థానిక విశ్వభారతిలో విద్యాసంస్థల చైర్మన్ పొట్లూరి శ్రీమన్నారాయణ, స్థానిక డా॥కెకెఆర్స్ గౌతమ్ పాఠశాల్లో పాఠశాల అధినేత కొసరాజు అవినాష్లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ** : గాంధీ క్షేత్రంలో ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ జాతీయ జెండాను ఎగురవేశారు. జనసేన పార్టీ ఉమ్మడి జిల్లాల అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు, గాంధీ క్షేత్రం కమిటీ కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు యా సం చిట్టిబాబు, ఏఎంసి వైస్ చైర్మన్ రాజనాల వీరబాబు పాల్గొన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్, ఎంపీపీ తుంగల సుమతి దేవి ఎంఈఓ అన్నపురెడ్డి పిచ్చయ్య, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ దొరబాబు, హై స్కూల్ హెచ్ఎం కందుల సుజాత పాల్గొన్నారు. వైఎస్ఆర్సిపి కార్యాలయం వద్ద మాజీ ఎమ్మెల్యే వైసిపి నియోజకవర్గ కోఆర్డినేటర్ సింహాద్రి రమేష్ బాబు జాతీయ జెండాను ఎగురవేశారు.

ఎందరో మహనీయుల త్యాగాల ఫలితమే స్వతంత్ర దినోత్సవం అని ప్రముఖ పారిశ్రామికవేత్త కూటమి నాయకులు విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు అన్నారు. గడ్డలోని ఒకటో వార్డులో గల శ్రీనివాసరావు కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. విక్కు ర్తి వీరరాఘవయ్య ఫౌండేషన్ ప్రతినిధి విక్కు ర్తి రాంబాబు, పులిగడ్డ మాజీ సర్పంచ్ దాసి హాజీ బాబు, న్యాయవాది విక్కు ర్తి రామకష్ణ, పులిగడ్డ చంద్ర బర్మా శ్రీనివాసరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు** :


గుడివాడలో...


అవనిగడ్డలో జెండా ఆవిష్కరిస్తున్న విక్కుర్తి శ్రీనివాసరావు

జూనియర్ సివిల్ జడ్జికోర్టు వద్ద జస్టిస్ కె.శ్రీహరి జాతీయ పతాకం ఎగురవేశారు. బార్అసోసియేషన్ అధ్యక్షుడు గోపీచంద్, పల్లి అశోక్ ఇతర న్యాయవాదులు, ఉద్యోగులు పాల్గొన్నారు. నగరపంచాయతీ 4, 5, 15, 18 వార్డులో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో టీడీడీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వైవీబీ రాజే ంద్రప్రసాద్, ఆర్డీవో కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఆర్డీవో హేలా షారాన్, ఏజీఅండ్ఎస్ఎస్ కళాశాలలో జరిగిన వేడుకలో ప్రిన్సిపాల్ శివనాథ్ పతాకావిష్కరణ చేశారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో శేషగిరిరావు పతాకావిష్కరణ చేశారు .**ప్రజాశక్తి-కంకిపాడు** : కంకిపాడు మండల పరిషత్ కార్యాలయంలో మండల అధ్యక్షులు నెరుసు రాజ్యలక్ష్మి జాతీయ జెండాను ఎగరవేశారు. ఎంపిడిఒ పి.అనూష ,పరిపాల అధికారి బసవయ్య, వైస్ ఎంపీపీ ధూళిపూడి కష్ణ కిషోర్, ఎంపీటీసీ లు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల** : పమిడిముక్కల మండలంలోని అన్ని గ్రామ పంచా యతీ కార్యాలయాల్లో జాతీయ జెండా ఎగురవేశారు. ఐనపూరు లోని ఉన్నత పాఠశాలకు 20వేల రూపాయలతో దాత కుచ్చిపట్ల కిరణ్ కుమార్ కంప్యూటర్లు అందజేశారు. ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపీపీ కాసాని వేదసప్రజ, వీరంకులకు, కపిలేశ్వరపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డాక్టర్ అఖిల, మేరుగు బాలాజీలు, హనుమంతపురం కోఆపరేటివ్ బ్యాంకులో బ్యాంక్ అధ్యక్షులు రాజులపాటి రామాంజనేయులు జెండా ఆవిష్కరించారు.

ఐఎంఎలో వేడుకలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నగరంలోని ఐఎంఎ హాలులో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి. ఐఎంఎ అధ్యక్షులు డాక్టర్ బోడేపూడి హనుమయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రధాన కార్యదర్శి ఉమ్మనేని సురేష్ కుమార్, కోశాధికారి ఎం.వి.సుబ్బారావు, ఉపాధ్యక్షులు డాక్టర పద్మజ, సంయుక్త కార్యదర్శి డాక్టర్ ఉప్పులేటి తారకప్రసాద్, సీనియర్ వైద్యులు డాక్టర్ సుబ్బారావు, మరో 40 మంది వైద్యులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సేవకులు ప్రాతూరి శాస్త్రికి ప్రశంసలు

ప్రజాశక్తి చల్లపల్లి : స్వచ్ఛ సేవకులు ప్రాతూరి ఉదయ శంకర శాస్త్రి మచిలీపట్నంలో జరిగిన పంద్రాగస్టు వేడుకల్లో రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ చేతులమీదుగా ఉత్తమ సేవకునిగా ప్రశంసాపత్రం అందుకున్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయునిగా పనిచేసి పదవీవిరమణ పొందిన అనంతరం చల్లపల్లి వచ్చిన శాస్త్రి స్వచ్ఛ చల్లపల్లి ఉద్యమానికి స్ఫూర్తిని పొంది చల్లపల్లిలోనే స్థిరపడ్డారు. డాక్టర్ డిఆర్ కె.ప్రసాద్, డాక్టర్ పద్మావతి దంపతుల నేతత్వంలో స్వచ్ఛ కార్యకర్తలతో కలిసి నిత్యం స్వచ్ఛ చల్లపల్లి కార్యకర్తగా సేవలందిస్తూ తనకు ప్రతినెలా వచ్చే పించన్లో కొంత మొత్తాన్ని ట్రస్ట్ కార్యకలాపాలకు వితరణగా అందిస్తూ ఆదర్శంగా నిలిచారు.


బంటుమిల్లిలోని కొమ్మారెడ్డి పాఠశాలలో...



బంటుమిల్లిలోని సెయింట్ జాన్స్ పాఠశాలలో...


నందివాడ మండలంలో...


తోట్లవల్లూరు జెండా ఆవిష్కరిస్తున్న ఎంఎల్ఏ

కబడ్డీ లీగ్ ప్రారంభం

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: ఆంధ్రప్రదేశ్ కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో పటమట చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న యువ ఆంధ్ర ఛాంపియన్ షిప్



2025 కబడ్డీ లీగ్‌ను విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. తొలుత క్రీడాకారులను పరిచయం చేసుకొని అనంతరం టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆసియా ఆఫ్రో-ఏషియన్ గేమ్ నిర్వహించారని, హైదరాబాద్‌ను స్పోర్ట్స్ హబ్‌గా మార్చారని పేర్కొన్నారు. అదే తరహాలో రాష్ట్రంలో స్పోర్ట్స్ సిటీ రూపుదిద్దుకోనుందని, అలాగే స్పోర్ట్స్ యూనివర్సిటీ రానుందని తెలిపారు. ఖేలో ఇండియా ద్వారా రాష్ట్రంలో స్టేడియాలు అభివద్ధి చేసి 2029 నాటికీ రాష్ట్రంలో జాతీయ క్రీడలు నిర్వహిస్తామని ధీమా వ్యక్తం చేశారు. 2030లో ఒలంపిక్స్ లో నేషనల్ బిడ్స్‌కు వెళ్తున్నామని ఎంపీ పేర్కొన్నారు. గ్రామీణ పేద క్రీడాకారుల ప్రతిభను వెలికితీసే ఉద్దేశంతో ఈ లీగ్‌ను ఏర్పాటు చేసినందుకు నిర్వాహకులను అభినందించారు. క్రికెట్‌లో ఐపిఎల్ ఏవిధంగా విజయవంతమైందో రాష్ట్రస్థాయిలో జరిగే ఇలాంటి లీగ్‌లు కూడా విజయవంతం కావాలని ఆకాంక్షించారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ రానున్న కాలంలో క్రికెట్ కన్నా కబడ్డీ అభివద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎపి కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె.ప్రభావతి, సెక్రటరీ యలమంచిలి శ్రీకాంత్, ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ ఎన్.అర్జునరావు, కోశాధికారి ఎమ్.సుబ్బరాజు, అథ్లెటిక్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ ఆకుల రాఘవేంద్ర, అర్థోపెడిక్ డాక్టర్ పాపారావు, యువ కబడ్డీ ఈ.వో వికాస్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఎంజె నాయుడు హెల్త్ కార్డ్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ

గవర్నర్ పేటలోని ఎంజె నాయుడు హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'ఎంజె నాయుడు హెల్త్ కార్డ్'ను



ఎంపి కేశినేని శివనాథ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ చైర్మన్ ఎంజె నాయుడు, మేనేజింగ్ డైరెక్టర్ మాధవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఏంజె నాయుడు కార్డు ద్వారా అతి తక్కువ ఖర్చుతో వైద్య సేవలు పొందవచ్చునని ఇలాంటి ఆవిష్కరణకు శ్రీకారం చుట్టడం అభినందనీయమని అన్నారు. చైర్మన్ ఎంజే నాయుడు, ఎండి మాధవి మాట్లాడుతూ, కాలుష్యం కారణంగా అనేక రోగాలు వస్తున్నాయని, వాటిని ముందుగానే గుర్తించడం ద్వారా ప్రమాదాల నుంచి దూరంగా ఉండవచ్చన్నారు. టెస్టుల ద్వారా రోగాలను ప్రారంభ దశలోనే గుర్తించేందుకు హెల్త్ కార్డ్‌ను ప్రవేశపెట్టినట్లు తెలిపారు.

ఆయుర్వేద ఫుడ్‌లతో మొటిమలు నివారణ

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ: ఆయుర్వేదం ప్రకారం, రుతుపవనాల సమయంలో వచ్చే కాలానుగుణ మార్పులు దోషాలను, ముఖ్యంగా వాత, పిత్త దోషాలను తీవ్రతరం చేస్తాయి అని, మొటిమలు, దద్దుర్లు వంటి చర్మ సమస్యలకు దారితీస్తాయని ఆయుర్వేద వైద్యులు డాక్టర్ మధు మిత అన్నారు. నగరంలోని ఓ హోటల్ నందు ఆయుర్వేద వైద్యం అనే అంశంపై సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శరీరాన్ని పునరుత్తేజ పరచటానికి, చర్మ సమస్యలను నిర్వహించడానికి వర్షాకాలపు ఆహారం కొద్దిగా తీపిగా ఉండటంతో పాటుగా కొద్దిగా నూనె గల ఆహారాలు తీసుకోవటంతో వాత, పిత్త దోషాలను సమతుల్యం చేసుకోవాలన్నారు. మొటిమలను దూరంగా ఉంచడానికి, స్పష్టమైన చర్మాన్ని కలిగి ఉండటానికి పోషకాలతో పాటు బాదం, పసుపు, ఆమ్లా, వేప, వెల్లుల్లి అనే ఐదు ఆయుర్వేద సూపర్ ఫుడ్‌లను సిఫార్సు చేస్తున్నారని తెలిపారు.

సమిష్టి కృషితో మొదటి స్థానంలో నిలుపుదాం

ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ

ప్రజాశక్తి-విజయవాడ: ఎందరో మహనీయుల త్యాగాల ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛా స్వాతంత్ర్యాలని, స్వర్ణాంధ్ర దార్శనికతకు అనుగుణంగా అడుగులేస్తూ జిల్లాను అభివద్ధి, సంక్షేమంలో మొదటి స్థానంలో నిలిపేందుకు సమష్టిగా అడుగులేద్దామని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ పేర్కొన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా శుక్రవారం ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ లక్ష్మీశ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కలెక్టర్ లక్ష్మీశ జిల్లా ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుల ధైర్యం, త్యాగాలను స్మరించుకుంటూ ముందడుగు వేస్తూ జిల్లా, రాష్ట్రం, దేశ ప్రగతికి కషిచేద్దామని పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర కలను సాకారం చేయాలనే దఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం పీ4 అనే బహత్తర కార్యక్రమానికి శ్రీకారంచుట్టిందని.. ఈ కార్యక్రమం అమలుతో పాటు జిల్లాలో 18.5 శాతం వార్షిక వద్ధి లక్ష్యాల సాధనకు విస్తత ప్రజా భాగస్వామ్యంతో పనిచేయాల్సిన అవసరముందన్నారు. ఆరోగ్య ఆంధ్ర సాకారానికి నిర్వహించిన యోగాంధ్రలో జిల్లాను ముందు వరుసలో నిలిపామని.. ఇదే స్ఫూర్తితో అన్ని విధాలా ప్రగతికి చేయీచేయీ కలపాల్సిన అవసరముందన్నారు. జిల్లా, నియోజకవర్గాల దార్శనిక ప్రణాళికల అమల్లో మెరుగైన ఫలితాలు సాధించడం ద్వారా జిల్లా జీడీడీపీ, తలసరి ఆదాయ లక్ష్యాలను చేరుకోవచ్చని.. ఈ విషయాన్ని గుర్తెరిగి అధికారులు నిబద్ధతతో పనిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.వేడుకల్లో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, కలెక్టరేట్ వివిధ సెక్షన్ల సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

బకాయి వేతనాలు ఇవ్వకుంటే ఉద్యమం ఉధృతం

అంబేద్కర్ స్మృతివనం కార్మికుల ధర్నాలో సిఐటియు నేతలు

ప్రజాశక్తి-విజయవాడ: తమకు చెల్లించాల్సిన ఎనిమిది మాసాల వేతనాలు చెల్లించాలని కోరుతూ విధులను బాయ్‌కాట్ చేసి నగరంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్మృతివనంలో పని చేస్తున్న స్వీపర్స్, సెక్యూరిటీ గార్డ్స్ శుక్రవారం ధర్నా చేశారు. స్మృతివనంలో పని చేస్తున్న 22 మంది స్వీపర్స్, మరో పది మంది సెక్యూరిటీ గార్డ్స్ అందరూ మూకుమ్మడిగా ప్రధాన గేట్‌ను మూసేసి, దాని ముందే బైటాయించి మధ్యాహ్నం వరకు ఆందోళన చేశారు. ఈ విషయాన్ని తెలుసుకున్న పోలీసులు, విఎంసి అధికారులు, కలెక్టరేట్‌రేట్ పేషీలోని ఉద్యోగులు ఆందోళన చేస్తున్న కార్మికుల వద్దకు చేరుకొని, వేతనాలు ఇప్పించే ఏర్పాటు చేస్తామని ఆందోళన విరమించాలని వారు చేసిన విజ్ఞప్తిని సైతం లెక్క చేయకుండా కార్మికులు గంటల తరబడి ధర్నా చేశారు. కార్మికులు చేస్తున్న ఆందోళనకు సిఐటియు సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి ఎం బాబూరావు సంపూర్ణ మద్దతునిచ్చి పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలోనే గాకుండా దేశంలోనే ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన డాక్టర్ అంబేద్కర్ స్మృతి వనంలో పని చేస్తున్న స్వీపర్స్, సెక్యూరిటీ గార్డ్స్‌కు అతి తక్కువ వేతనాలైప్పటికీ ఎనిమిది మాసాల నుంచి ఇవ్వకపోవడం అత్యంత సిగ్గు చేటని మండిపడ్డారు. అటు కార్పొరేషన్, ఇటు సాంస్కృతిక శాఖ,



మరొక వైపున సదరు కాంట్రాక్టర్ ఏ ఒక్కరూ కూడా పట్టించుకోకపోతే కార్మికుల పరిస్థితి ఏమి కావాలని ప్రశ్నించారు. ఒక్కొక్కరికి నెలకు రూ. పది వేలు చొప్పున వేతనాలు ఇచ్చేటట్లుగా మంత్రి నారాలోకేష్ పేషీలో కూడా శానిటేషన్ కాంట్రాక్ట్ వర్క్ నిర్వహించే ఆర్‌కె కాంట్రాక్ట్ సంస్థ యజమాని అయిన రవి కిరణ్ ఒప్పందం చేసుకొని, ఎనిమిది మాసాల నుంచి కార్మికులను పలు రూపాల్లో ఇబ్బందులకు గురి చేస్తున్నాడని మండిపడ్డారు. పలు సార్లు వేతనాల గురించి కార్మికులు అడుగుతున్నా సదరు కాంట్రాక్టర్ పొంతన లేని సమాధానాలుచెప్తూ దాటవేసే వైఖరితో కార్మికులు విసిగి వేసారి చివరకు ఆందోళన బాట పట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వీపింగ్ కార్మికులు మేరీ,పి.సునీత, యం.సుజాత,పి.విజయ్ కుమారి, వెంకటేశ్వరమ్మ, మరియమ్మ, స్వరూప పాల్గొన్నారు.

డిప్యూటీ లేబర్ కమిషనర్‌గా ధనలక్ష్మి

ప్రజాశక్తి-విజయవాడ: ఎన్‌టిఆర్ జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ అధికారిగా సిహెచ్ ఆశారాణిని పూర్తి అదనపు బాధ్యతలతో నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది.



విజయవాడలో కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న సిహెచ్ ఆషారాణి జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్‌గా ఉద్యోగోన్నతిపై రాష్ట్ర కార్యాలయానికి బదిలీపై వెళ్లారు. విజయవాడ కార్మిక శాఖ కార్యాలయంలో జి.ధనలక్ష్మి డిప్యూటీ కమిషన్ ఆఫ్ లేబర్ గా గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ గా విధులు నిర్వహిస్తున్న తనకు డిప్యూటీ కమిషనర్‌గా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించడం సంతోషంగా ఉందన్నారు. కార్మికులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తనను కలిసి తెలియజేయవచ్చని తెలిపారు. ఈ శ్రమ్ పోర్టల్లో ప్రతీ కార్మికుడు తమ పేర్లను నమోదు చేసుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

ఇంద్రకీలాద్రిపై సందర్శకుల రద్దీ

ప్రజాశక్తి - విజయవాడ సిటీ:

ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో శుక్రవారం యాత్రికుల రద్దీ కొనసాగింది. పంద్రాగస్టు, శ్రీకష్ణాష్టమి, ఆదివారం వరుస సెలవు దినాలు కావడంతో తెలుగు రాష్ట్రాలతో పాటు సుదూర ప్రాంతాల నుంచి యాత్రికులు ఇంద్రకీలాద్రికి భారీగా తరలివచ్చారు. వేకువజాము నుంచి ఉచిత దర్శన క్యూ లైన్లతోపాటు ఆర్జిత సేవా క్యూ లైన్లు సందర్శకులతో రద్దీగా మారాయి. ఆగస్టు 15 సందర్భంగా ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు రూ.100, రూ.300, రూ.500 క్యూ లైన్ల టికెట్ల విక్రయాలను నిలిపివేసి అన్ని క్యూ లైన్లను ఉచిత దర్శన క్యూలైన్లుగా ప్రకటించి యాత్రికులకు శీఘ్ర దర్శనం కల్పించారు. వడ్లమూడి గ్రామానికి చెందిన వి శ్రావణ్ కుమార్ బెజవాడ కనకదుర్గమ్మకు 80 గ్రాముల బంగారు హారాన్ని కానుకగా సమర్పించారు. శనివారం శ్రీ కష్ణాష్టమి సందర్భంగా ఇంద్రకీలాద్రిపై ఉదయం గోపూజ, సాయంత్రం అమ్మవారి ప్రధాన రాజగోపురం ఎదుట మల్లికార్జున మహా మండపం ఏడో అంతస్తు ప్రాంగణంలో ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఈవో శీనానాయక్ తెలిపారు.

విఎంసిలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-విజయవాడ

విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంతో పాటు మూడు సర్కిల్స్ కార్యాలయాల్లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ముందుగా నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కమిషనర్ ధ్యానచంద్ర, మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మేయర్ జాతీయ పతాకావిష్కరణ చేసి జెండా వందనం చేశారు. కమిషనర్ ధ్యానచంద్ర నగరపాలక సంస్థ జెండా పతాకావిష్కరణ చేశారు. ఎన్సిసి ఆర్మీ, నేవీ, ఎయిర్ వింగ్, విద్యార్థులు నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మికు, కమిషనర్ ధ్యానచంద్రకు గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ..మహనీయుల త్యాగాల వలన నేడు మనం ఈ స్వాతంత్ర్య వేడుకలను జరుపుకుంటున్నామని అన్నారు. వారి స్ఫూర్తితో మనందరం నగరాభివృద్ధికి కృషి చేయాలన్నారు. విజయవాడ నగరానికి వచ్చిన సూపర్ స్వచ్ లీగ్ అవార్డు ఎంతో గర్వించదగ్గ విషయమని అన్నారు. నగర కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ ఎంతో మంది త్యాగఫలమే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల గురించి, వారు పడిన కష్ట,నష్టాలపై విద్యార్థుల్లో అవగాహన కల్పించడం ఎంతో అవసరమని అన్నారు. జాతీయ స్థాయిలో కేవలం నాలుగు నగరాలకే సూపర్ స్వచ్ అవార్డు దక్కిందని అందులో విజయవాడ కూడా ఉండటం గొప్ప విషయమని, అందుకు కారకులైన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు. విఎంసి పరిధిలో వారి వారి విధుల్లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన అధికారులు, ఉద్యోగులు మేయర్, కమిషనర్ చేతుల మీదుగా ప్రతిభా పురస్కారాలను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్లు బెల్లం దుర్గ, అవుతు శ్రీ శైలజ రెడ్డి, టిడిపి ఫ్లోర్ లీడర్ నెలిబండ్ల బాలస్వామి,



సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు, పలువురు కార్పొరేటర్లు, అదనపు కమిషనర్ (ప్రాజెక్టు) డాక్టర్ డి. చంద్రశేఖర్ , చీఫ్ ఇంజినీర్ ఆర్ శ్రీనాధరెడ్డి, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు, చీఫ్ సిటీ ప్లానర్ కె. సంజయ్ రత్నకుమార్ , డైరెక్టర్ హార్టికల్చర్ చంద్రశేఖర్, జాయింట్ డైరెక్టర్ అమత్ డాక్టర్ లత, ఎకౌంట్స్ ఆఫీసర్ బి సత్యనారాయణమూర్తి, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి. సోమశేఖర్ రెడ్డి, బయాలజీ కామేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు చంద్రశేఖర్, సురేఖ, మేనేజర్ ప్రభావతి, కార్పొరేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.